# జననీ – జన్మభూమి

–కోనేరు రాజబాబు




మన దేశం నుంచి యిక్కడికి ఎంతో మంది మేధావులు తరలి వచ్చారు. స్వదేశంలో సరైన అవకాశాలు రాక వాళ్ళ తెలివితేటలకు సరైన గుర్తింపు లేకనే వాళ్ళంతా యిక్కడికి వచ్చారమ్మా. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన టెట్రాసైక్లిన్ కనుగొన్నది మన తెలుగు బిడ్డ ఎల్లాప్రగడ సుబ్బారావమ్మా అలాంటి భరత మాత ముద్దు బిడ్డలు యిక్కడ ఎంతో మంది వున్నారు. ఎంత డబ్బు సంపాదించినా స్వదేశాన్ని వదిలి వచ్చామన్న అసంతృప్తి మాలో వుంది.

స్వాతంత్ర్యం రాకముందు మనసంపదను బ్రిటిషవారు దోచుకుపోయారని మన రాజకీయనాయకులు వేదికల మీద నిత్యం ఊకదంపుడు ఉపన్యాసాలిస్తుంటారు. ఎంతోమంది త్యాగమూర్తులు తమ సర్వస్వం ఒడ్డి సాధించిన స్వాతంత్ర్యానంతరం ఏళ్ళు చేసిందేమిటి? దానికన్నా విలువైన మన మేధాసంపదను స్వార్థం కోసం, స్వప్రయోజనాలకోసం విదేశాలకు తరలిస్తు న్నారు.

ఏ రాజకీయ పార్టీగాని ఓట్లు సంపాదించే చిట్కాలు ఉపయోగిస్తున్నదే గాని మనమేధావుల గురించి, వాళ్ళను స్వదేశంలో నిలిపే అవసరం గురించీ వాళ్ళకు సరైన అవకాశాలు కల్పించే విషయం గురించే పట్టించుకోవటం లేదు. ఇలాగే పరిస్థితులు కొనసాగితే దేశం నిర్వీర్య మౌతుంది. అందుకే నిజమైన స్వాతంత్ర్యయోధుని తనయుడిగా ఒక నిర్ణయానికి వచ్చాను. నేను కొన్నివందల కోట్లు సంపాదించాను.

తన జీవితకాలంలో నాన్న ఏనాడూ సుఖపడి ఎరుగడు. ఇప్పుడు ఆ అవకాశం ఉన్నా, నువ్వు శిధిలమైపోతూ యింటిని వదిలేందుకుగాని సుఖపడేందుకుగాని యిష్టపడవు.

ఎంత డబ్బు సంపాదించినా నా భార్యా నా బిడ్డా తిరిగిరారు.

నా దగ్గరున్న డబ్బుతో భారతదేశంలో ఒక ప్రొఫెషనల్ కాలేజీని స్థాపించాలను కొన్నాను. కులానికీ, మతానికీ అతీతంగా కేవలం మెరిట్ వచ్చిన విద్యార్థులే అవకాశం కల్పించాలను కొన్నాను.

భారతదేశం సెక్యులర్ స్టేట్ అన్న వాస్తవాన్ని క్రియారూపంలో చూపాలనుకొన్నాను.

కానీ... కానీ...

ప్రస్తుత భారత చట్టప్రకారం ప్రైవేటు కాలేజీలకు అనుమతినిచ్చే అవకాశం లేదంటూ భారతప్రధాని నా విన్నపాన్ని త్రోసిపుచ్చారు.

మిగిలిందల్లా ఒకే ఆశ – ఆశయం.

నాలాంటి డాక్టరు వద్ద చికిత్స పొందాలంటే సామాన్య మానవుడికి సాధ్యమయ్యేపనికాదు.

నా భార్య 'హార్ట్ ఎటాక్' తో చనిపోయింది.

ఆమె జ్ఞాపకార్థము మనదేశంలో ఒక అధునాతనమైన హాస్పిటల్ నెలకొల్పుతాను. ఉచిత వైద్య సౌకర్యాన్ని కలుగజేస్తాను.

నాదేశ ప్రజలకు ఆ మాత్రమైనా సేవచేస్తాను.

దీన్ని ఏ చట్టమూ అడ్డుకోదు కదమ్మా.

ఇకపోతే నాకన్నా ముందుగా నువ్వు చనిపోతే నువ్వు కోరిన కోరిక తీరుతుంది. లేకపోతే నాచేతుల మీదుగా పంపే అదృష్టము నాకీ జన్మకు దక్కదు. నేను చనిపోయిన తరువాత నా భౌతికకాయాన్ని నా జనని వద్దకు చేర్చమని, నా పుణ్యభూమిలో, నాజన్మ భూమిలో, నా భారతావనిలో విలీనం చెయ్యమని విల్లు వ్రాశాను. ఉంటానమ్మా.

నీ పుత్రుడు

డాక్టరురావు.

ఉత్తరం వ్రాయటం ముగించి పోస్టు చేసేందుకు కోటుజేబులో పెట్టుకున్నాడురావ్.

టేబిల్ మీద ఉన్న ఫోను మ్రోగింది.

"హలో ! రావ్ స్పీకింగ్"

"గుడ్ మోర్నింగ్ రావ్! నేను డాక్టర్ ఎడ్వర్డును. మా హాస్పిటల్‌లో ఇప్పుడు ఒక ఎమర్జన్సీ హార్టుసర్జరీ ఉంది.

అంతా సిద్ధంగా ఉంది. నువ్వు వెంటనే బయలు దేరిరా. ఇది నా ప్రత్యేక అభ్యర్థన"

"యస్. కమింగ్" అంటూ ఫోను పెట్టేసి బయలుదేరాడు రావ్. 10 నిమిషాలలో ఆపరేషను థియేటరుకు చేరుకున్నాడురావ్.

* * *

డాక్టరు ఎడ్వర్డు ఆనందంతో రావుఉన్న రూంలోకి ప్రవేశించాడు. "కంగ్రాచులేషన్స్ రావ్! మా హాస్పటల్ పరువునే కాక అమెరికా ప్రభుత్వ ప్రతిష్టనే కాపాడావు. నీకు మేమెంతో ఋణపడి ఉన్నాము. అమెరికా ప్రెసిడెంట్ నీకు ధన్యవాదాలు తెలిపేందుకు ఫోనులో వెయిట్ చేస్తున్నారు. రా రావ్!" అంటూ చెయ్యి పట్టుకున్నాడు ఎడ్వర్డు.

చెయ్యి ఐసుగడ్డలా జారిపోయింది.

అప్పటికే డాక్టరురావు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి.

"రావ్! ఎంత ఘోరం జరిగిపోయింది రావ్! మా పరువు ప్రతిష్టలను నిలబెట్టి నువ్వు మాత్రం మాకు దూరంగా వెళ్ళిపోయావా రావ్! ఇప్పుడు నువ్వు ఆపరేషను చేసింది ఎవరికో తెలుసా?

సాక్షాత్తు మీ భారతప్రధానికి. ఈ విషయం నీకు చెప్పి నిన్ను ఆశ్చర్యంలో ముంచెత్తాలను కొన్నాను. కానీ నువ్వే మమ్మల్నందరినీ ఆశ్చర్యపరచి విషాదంలో ముంచేశావ్" అంటూ భోరున ఏడ్వడం మొదలుపెట్టాడు.

పుత్రుని మరణవార్తవిన్న సుభద్రమ్మ , "నీ ఆయుస్సు కూడా నాకే యిచ్చి నన్ను నిందు మారేళ్ళు ఏడుస్తూ బ్రతకమని నన్ను దిక్కులేనిదాన్ని చేసి వెళ్ళిపోయావా బాబూ. ఒక్కసారి నిన్ను చూడాలని ఉందన్న కోరికను వ్రాసినందుకు ఈ రకంగా ఆఖరిసారిగా నీముఖం చూపేందుకు వస్తున్నావా కన్నా" అంటూ రోదిస్తుంటే ఆ తల్లిని ఓదార్చేందుకు ఎవ్వరికీ ధైర్యం చాలలేదు.

అమెరికా నలుమూలల నుంచి వేలాది మంది డాక్టర్లు వచ్చి తమ ప్రియతమ డాక్టరు రావుకు కడసారిగా శ్రద్ధాంజలి ఘటించి కన్నీటితో వీడ్కోలు చెబుతుండగా అమెరికా ప్రభుత్వము వారి ప్రత్యేక విమానంలో రావు భౌతికకాయం పుణ్యభూమిలో విలీనమయ్యేందుకు గగనతలానికి తరలిపోయింది.

నాలుగురోజుల తరువాత భారత ప్రధాని కోలుకున్న తరువాత డాక్టరు ఎడ్వర్డ్ రావు తన తల్లికి చివరిసారిగా వ్రాసిన ఉత్తరాన్ని భారత ప్రధాని ముందుంచాడు.

తన ప్రాణదాత చివరిసారిగా తల్లికి వ్రాసిన ఉత్తరాన్ని చదివి మెదడు మొద్దుబారి రెండుకన్నీటి బిందువులను ఆ ఉత్తరం మీద విడిచాడు, భారత ప్రధాని.


## సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్

ఉస్మానియా విశ్వవిద్యాలయము, హైదరాబాద్ - 500 007. A.P.

**ప్రవేశ ప్రకటన - 1995**

**B.A./B.Com 3 సం.ల డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి సార్వత్రిక విద్యాపద్ధతి (Open University System)న అర్హతా పరీక్ష**

ఉస్మానియా యూనివర్సిటీ సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా 1995-96 విద్యాసంవత్సరానికి 3 సం.ల బి.ఎ./బి.కాం. డిగ్రీ కోర్సులలో ఏవిధమైన నిర్దేశిత విద్యార్హతలు లేకుండా, నేరుగా ప్రవేశము (ఓపెన్ యూనివర్సిటీ సిస్టం) పొందుటకు జరుపబోయే అర్హతా పరీక్షకు అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ అర్హతా పరీక్షకు హాజరగుటకు 31-12-95 నాటికి 18 సం.లు నిండిన భారతదేశ పౌరులు అర్హులు.

అర్హతా పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఉస్మానియా యూనివర్సిటీ, సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ నందుగల మూడేండ్ల బి.ఎ./బి.కాం. కోర్సులలో మొదటి సంవత్సరములో ప్రవేశము పొందవచ్చును. అర్హతా పరీక్షలో పాల్గొనడానికి ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారాలు 1.7.95 నుండి పొందవచ్చును. అభ్యర్థులు పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలు 21.8.95 లోగా మా కేంద్రమునకు చేరునట్లు పంపవలెను.

**అర్హతా పరీక్ష తేదీ: 24.9.95 (ఆదివారం)**

**సమయం: ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు.**

హైదరాబాద్, సికింద్రాబాద్ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలోని నిర్ణీత కేంద్రాలలో ఉస్మానియా యూనివర్సిటీచే అర్హతా పరీక్ష నిర్వహింపబడును. ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారాలు స్వయముగా పొందగోరు వారు CDE లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు ఎక్స్‌టెన్షన్ కౌంటర్‌లోను, ఆంధ్రాబ్యాంక్ విద్యానగర్ మరియు హిమాయత్ నగర్ బ్రాంచీలలోను, కెనరా బ్యాంక్ మెట్టుగుడా బ్రాంచి సికింద్రాబాద్ (రైల్ కళ్యాణ్ ఎదురుగా) లోను రూ. 40+5/- లు బ్యాంక్ పని వేళలలో చెల్లించి పొందవచ్చును. ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారాలు పోస్టు ద్వారా పొందగోరువారు, డైరెక్టర్, సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (CDE) ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ - 500 007 కు కోర్సు తెలియజేస్తూ, డైరెక్టర్, CDE, O.U. పేర రూ. 50/- లకు డి.డి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/ఆంధ్రా బ్యాంక్/కెనరా బ్యాంక్ మండి హైదరాబాద్‌లో చెల్లించబడునట్లుగా తీసి, స్వంత చిరునామ గల 9' X 12' సైజు కవరు స్టాంపులు లేకుండా పంపవలయును.

బ్యాంక్ డ్రాఫ్టు వెనుక తప్పనిసరిగా వారి పేరు, అడ్రస్ వివరంగా వ్రాయవలెను.

| | |
|---|---|
| గమనిక: సెంటర్/యూనివర్సిటీకి ఏజంట్లు లేరు. ట్యుటోరియల్ మరియు ఏజన్సీల ద్వారా పొందిన దరఖాస్తులు చెల్లవు. | ప్రొఫెసర్ ఆర్. కృష్ణారావు<br>డైరెక్టర్ |